Adilabad
Kumurambheem Asifabad
Nirmal
Jagtial
Nizamabad
Peddapalli
Kamareddy
Karimnagar
Mulugu
Siddipet
Medak
Sangareddy
Jangaon
Bhadradri Kothagudem
Mahabubabad
Hyderabad
Vikarabad
Rangareddy
Khammam
Suryapet
Nalgonda
Nagarkurnool
Jogulamba Gadwal

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 18-04-2024 పేజీల్-12

హోంమంత్రిని అయివుంటే జగదీశ్‌ను బొక్కలో తోసేవాడిని

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నల్లగొండ,ఏప్రిల్17: మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాష్ట్ర హోంమంత్రినైతే బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అరెస్ట్ చేసేవాడినని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం దోచుకున్న దాన్నంతా కక్కించి జైల్లో పెట్టిస్తామని అన్నారు. వచ్చే సంవత్సరం కవిత జైల్లోనే బతుకమ్మ ఆడుతదని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మిగతా 2లో..

కాంగ్రెస్‌ను టచ్‌చేస్తే బిఆర్ఎస్ పునాదులు ఖతం

సిఎంను పట్టుకుని లిల్లీపుట్ అంటారా!!

ఏడాదిలోనే కూలుతుందని వ్యాఖ్యానిస్తారా?

కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ,ఏప్రిల్17:
లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటు కూడా రాదని.. వస్తే తాను దేనికైనా సిద్ధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ఆ పార్టీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌ను భూస్తాపితం చేస్తామని హెచ్చరించారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందంటూ భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తమను టచ్ చేస్తే భారాసను పునాదులతో సహా పెకిలిస్తామని హెచ్చరించారు. మూడు నెలల్లో ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని.. ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే వారికి మిగులుతారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. 12-13 సీట్లు తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లిద్దరూ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టించి స్వాగతం పలుకుతాం అని మంత్రి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో..

రాజకీయంగా నన్ను వేధిస్తున్నారు

కారు ప్రమాదంలో నా కుమారుడి ప్రమేయం లేదు

కావాలనే పోలీసులు కేసులో ఇరికించారు

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆవేదన



హైదరాబాద్,ఏప్రిల్17:
జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసు ఎన్నో మలుపులు తిరిగింది. గత రెండేళ్లుగా ఈ కేసులో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి చుట్టూనే ఈ కేసు తిరుగుతోంది. ఈ కేసులో అఫ్నాన్‌ను గతంలో నిందితుడిగా చేర్చారు. అయితే ప్రమాద సమయంలో షకీల్ కుమారుడు రాహెల్ డ్రైవ్ చేశారని.. అతడిని తప్పించడానికి ప్రయత్నాలు చేశారనే వాదనలు కూడా వినిపించాయి. ఇప్పుడు తాజాగా షకీల్ కొడుకు పాత్రపై అనుమానంతో మరోసారి జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మిగతా 2లో..

భద్రాద్రిలో కళ్యాణం.. కమనీయం

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎస్

హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, పలువురు వీఐపిలు

కళ్యాణోత్సవానికి బారీగా తరలివచ్చిన భక్తులు

నేడు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం

కన్నులపండువగా శోభాయాత్ర

సీతారామ్ బాగ్ నుంచి యాత్ర ప్రారంభం

భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు

భద్రాచలం,ఏప్రిల్17:
భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరఫున

మిగతా 2లో..

రాజకీయంగా నన్ను వేధిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

ఈ కేసులో షకీల్ కొడుకును నిందితుడిగా చేర్చారు. అయితే ఈ కేసులో తన కొడుకును అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారంటూ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆరోపిస్తున్నారు. అసలు ఈ కేసులో తన కుమారుడి ప్రమేయమే లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదంపై సీబీఐ లేదా.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కావాలనే వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కుట్ర చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. నా కుమారుడి తప్పు ఉంటే చట్టబద్ధంగా ఉరి తీసినా ఒప్పుకుంటా. జూబ్లీహిల్స్ కేసులో నా కుమారుడి ప్రమేయం లేదు. దీనిపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. కేసు ట్రయల్‌లో ఉంది. నాపై రాజకీయ కక్ష వుంటే నా కుమారుడిని ఇబ్బంది పెట్టడం ఎందుకు? నా కుమారుడు కారు బారికేడ్లకు తగిలితే నా కుమారుడిపై 21 సెక్షన్ల కేసులు పెట్టారు. కేసు పారదర్శకంగా విచారణ చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నా. నా ఆరోగ్యం బాగాలేకపోయినా నాపై ఎఫ్.ఐ.ఆర్ చేశారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేశాను. నా కుమారుడిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. నా కొడుకును చంపేస్తామని పోలీసులు బెదిరిస్తున్నారు. నా కుమారుడికి ఏమైనా హాని జరిగితే వెస్ట్ జోన్ డీసీపీ, పంజాగుట్ట ఏసీపీ, సీఐ, జూబ్లీహిల్స్ సీఐ బాధ్యత వహించాలి. నా కుమారుడు మానసిక ఒత్తిడికి గురి అయితే హాస్పిటల్‌లో చికిత్స తీకుంటున్నారు అంటూ షకీల్ వాపోయారు. రెండేళ్ల క్రితం జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు నెలల చిన్నారి మృతి చెందాడు. ఓ మహిళ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. బెలూన్లు అమ్ముతూ రోడ్డు దాటుతున్న కాజోల్ చౌహాన్ అనే మహిళను కారు డీకొట్టగా.. ఈ ప్రమాదంలో కాజోల్ రెండు నెలల కొడుకు రన్వీర్ మృతి చెందాడు. కాజోల్ తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరగిన వెంటనే కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. కారుపై స్టిక్కర్ ఆధారంగా అది ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద సమయంలో కారులో ఎమ్మెల్యే షకీల్ కొడుకు రాహెల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజ్ ఉన్నట్లు నిర్ధారించారు. అయితే కారు ఎవరు నడిపారనే దానిపై పోలీసులు అనేక రకాలుగా దర్యాప్తు చేపట్టినప్పటికీ స్పష్టత రాలేదు. చివరకు కారు తానే నడిపానంటూ ఆఫ్నాన్ అనే యువకుడు పోలీసులకు లొంగిపోయాడు. దాంతో కేసులో ఆఫ్నాన్‌ను నిందితుడిగా పేర్కొంటూ అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఛార్జ్‌షీట్‌ను కూడా జూబ్లీహిల్స్ పోలీసులు దాఖలు చేశారు. అయితే తాజాగా షకీల్ కొడుకు పాత్రపై అనుమానంతో మరోసారి దర్యాప్తు చేపట్టారు. కారు ప్రమాదంలో ఇరుక్కోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన షకీల్ ఇప్పుడు ఓ వీడియో ద్వారా తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వీడియోను ఆయన దుబాయ్ నుంచే చేసినట్లుగా తెలిసింది. తన కొడుకును జైల్లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని షకీల్ అన్నారు. పోలీసులు కూడా నా కొడుకును చంపేస్తామని అంటున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్‌ను టచ్‌చేస్తే బిఆర్ఎస్ పునాదులు ఖతం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా తాము వద్దంటున్నామన్నారు. కాంగ్రెస్ అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రిని లిల్లీ పుట్ అంటారా.... ప్రజల నుంచి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి... దొంగ పాస్ పోర్ట్‌లు చేయలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్ళాక రైతుల ధాన్యం రూ.2500 కొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండుసార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారని.... రేపటి నుంచి తామూ వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

ఫ్రస్టేషన్‌లో ఉన్న కేసీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వంపై పెడబొబ్బలు: జానా

హైదరాబాద్,ఏప్రిల్17: కాంగ్రెస్ సర్కార్ ఏడాది కూడా ఉండే పరిస్థితి లేదని మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్‌లోఉన్నారని, రేవంత్ సర్కార్ కు ఎలాంటి ఢోకా లేదన్నారు. అసెంబ్లీ ఫలితాలే ఎంపీ ఎన్నికల్లో రిపీట్ అవుతాయని స్పష్టంచేశారు. జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ప్రజలే పట్టుకొమ్మలై కాంగ్రెస్ కు అండగా నిలిచారు. ప్రభుత్వాన్ని కూల్చాలని ట్రై చేసేళ్లకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. బీఆర్ఎస్?నేతలకు కాంగ్రెస్?ను విమర్శించే అర్హత లేదు. పదేండ్ల పాలనలో వాళ్లు?ఏమీ చేయలేదు. రాజకీయ లబ్ధికోసమే గులాబీ పార్టీ ప్రజలను రెచ్చగొడుతోంది. వచ్చే ఎన్నికనల్లో బీఆర్ఎస్‌కు శృంగభంగం తప్పదు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ప్రజల మద్దతు మాకే ఉంది' అని జానారెడ్డి అన్నారు.

భద్రాద్రిలో కళ్యాణం.. కమనీయం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పొదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు.

కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కల్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ కల్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరామనామస్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు. సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపం లో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా.. కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళ లాడుతోంది. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది. శ్రీరామనవమి సందర్భంగా జంట నగరాల్లో శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. పోలీసులు భారీబందోబస్తు ఏర్పాట్లు చేశారు. ధూల్‌పేట్ సీతారాంబాగ్ నుంచి కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు యాత్ర సాగింది. జైశ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. కాషాయ జెండాలు పూని యువత శోభాయాత్రలో పాల్గొంది. ఈ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వెయ్యి మంది పోలీసులతో భద్రత కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భవ్య శోభాయాత్ర కొనసాగింది. కాషాచ జెండాలు పూని యువతతో పాటు స్త్రీలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీసులు సూచించిన మార్గంలోనే యాత్ర నిర్వహించాలని హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. గోషామహల్, సుల్తాన్‌బజార్ ఠాణాల పరిధిలోని పలు ప్రాంతాల్లో రాత్రి 11.30 గంటలకు వరకు అవసరం మేరకు ట్రాఫిక్ మళ్లిస్తామని నగర పోలీసు కమిషనర్ తెలిపారు. రామనవమి సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర జరుగుతున్న విషయం తెలిసిందే. ధూల్‌పేట్ సీతారాంబాగ్ నుంచి కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు ఈ యాత్ర సాగింది. శోభాయాత్ర జరిగే ప్రాంతాలలో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. అయితే, శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు దొంగల బెడద తప్పలేదు. శ్రీరాముని శోభాయాత్రలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. భక్తుల ఫోన్లు, పర్సులు, మెడలో చైన్లు దోచేసారు. అలానే ఓ దొంగ మహిళ మెడలో నుంచి గోల్డ్ చైన్ తెంపుతుండగా తోటి భక్తులు పట్టుకున్నారు. ఇలాంటి ఘటనలపై మంగళ్‌హాట్ పీఎస్‌లో ఇప్పటికే 35 ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. దొంగల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

హైదరాబాద్,ఏప్రిల్17: రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్- సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణశాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం. ఆ వెంటనే వానలు ప్రారంభమై జులైలో భారీ వర్షాలు నమోదవుతాయి. ఆగస్టులో సాధారణ రీతిలో కొనసాగుతూ.. తిరిగి సెప్టెంబరులో అధికంగా కురుస్తాయి' అని నివేదికలో పేర్కొంది. గతేడాది రుతుపవనాల రాక ఆలస్యం కావడం, లెక్కకు మించి వానల విరామ కాలాలు నమోదవడంతో సాగుకు విఘాతం కలిగింది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు నిండుకుని క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దఫా మాత్రం అలా ఉండదని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు.

హోంమంత్రిని అయివుంటే జగదీశ్‌ను బొక్కలో తోసేవాడిని

నకిరేకల్ నియోజకవర్గం తాను పుట్టిన గడ్డ అని అన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నకిరేకల్, మునుగోడు తనకు రెండు కళ్ళ లాంటివని చెప్పుకొచ్చారు. సూర్యపేటపై తాను గట్టిగా ఫోకస్ పెడితే జగదీశ్ రెడ్డి ఓడిపోయేవాడని ఏద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందన్నారు రాజగోపాల్ రెడ్డి. కులం,మతం పేరుతో వచ్చే వాళ్ళని నమ్మవద్దన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల త్యాగాలు చేశారని తెలిపారు. 20 ఏళ్ల నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తుండని అతని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

శ్రీరామనవమి వేడుకకు హాజరైన 'ఈటల జమున'

మల్కాజిగిరి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని కనకరాజు తోటలో బుధవారం బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో న శ్రీరామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి.ఈ సందర్భం గా స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మల్కా జిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే.మహేష్, సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ తదితరులు హాజరై రామభక్తులకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమాఖ్య చైర్మన్ చకిలం. సుధాకర్, అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావు, చంద్ర శేఖర్,నాగ కుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతారాముల ఆశీసులు ప్రజాలందరిపై ఉండాలి

వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా లేఔట్ నందు నిర్వహించిన సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో హుడా లేఔట్ అధ్యక్షులు పురం విజేందర్ రెడ్డి,నాయకులు మనెపల్లి సాంబశివరావు,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు,డీసీసీ ఉపాధ్యక్షులు బోల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కే.సురేష్ గౌడ్,నవీన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,మనోజ్, రవి కుమార్, రాంబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

మౌలాలి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): శ్రీ రామ నవమి పురస్కరించుకుని బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్ధూరి దుర్గేష్ ఆధ్వర్యం లో శ్రీ సీతారాముల కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కళ్యాణ కన్యా దాతలు అనురాధ స్వామి, జి.జంగయ్య, ఎం. సత్యనారాయణ, బి.కిరణ్, బి.సురేష్, ఎ.నరేందర్, బి.రాజేందర్, రాధా కృష్ణ,సాయిమోహన్, డింపుల్, లడ్డు, బన్నీ,శ్యామ్, ఎం.రుక్మిణి,శోభారాణి, భాగ్యారాణి,ఎం.శశికళ, శాంతాబాయి, శిరీష, సోని అర్తీ, స్వాతి, లక్ష్మీ బాయి, ఎం శోభా తదితరులు పాల్గొన్నారు.

రమణీయం..కమనీయం.. రాములోరి కళ్యాణం

– వెంకమ్మగూడలో రాములోరి కళ్యాణంలో

పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) జగదానందకారకుడు.. జగదభిరాముడు..జానకి రాముడు అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ రజిని వీరేందర్ ఆధ్వర్యంలో కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చేగూరులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అశోక్,తాజా మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోషా విట్టల్, మాజీ డిప్యూటీ సర్పంచ్ సురేష్,గురురాజ రావు, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా

బషీరాబాద్ మండలంలో సీతారాముల కళ్యాణం

బషీరాబాద్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి శ్రీరామనవమి పురస్కరించుకొని బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో మార్మోగిన శ్రీరామ నామం, బుధువారం రోజు బషీరాబాద్ మండలంలో కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో, జీవన్గి గ్రామాలలో హనుమాన్ మందిరంలో అంగరంగ వైభవంగా పూజారులచే వేద మంత్రోచ్ఛరణం, సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

వైభవంగా సీతారాముల కళ్యాణం..!

– స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గిరిజనలు

నందిగామ, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) సీతారాముల కళ్యాణం పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని తాకలదాన్ని గుట్ట గ్రామపంచాయతీలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. సీతారాములకు వస్త్రాలు సమర్పించిన గిరిజనులు. కళ్యాణ మహోత్సవ వేడుకలు భాజా భాజంత్రీలతో పురోహితుల మంత్రాలతో మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాణీ గోపాల్ నాయక్, విజయ నాయక్, కిషన్ నాయక్, రూప్సింగ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

ధారూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) మండలంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆంజనేయ స్వామి, రామాలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.గ్రామాలలో ఉదయం గ్రామ ప్రజలు భజనలు చేస్తూ పాటలు పాడుతూ కార్యక్రమం నిర్వహించారు.సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నట్లు భక్తులు అన్నారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించి భోజనాలు చేశారు.

ముడిమ్యాలలో వైభవంగా సీతారాముల కల్యాణం

– భక్తి పారవశ్యంలో మునిగితేలిన భక్తులు – శ్రీరామస్మరణతో మార్మోగిన గ్రామం

చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా సీత రాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు సీతరాములకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కల్యాణం జరిపించారు. ఈ శ్రీరామ నవమి పర్వదినాన ఆలయ పరిసరాలు రామనామస్మరణతో మార్మోగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ స్వర్ణలత దర్శన్, శేరి రాజు, గోనే కరుణాకర్ రెడ్డి, కోదండ రామాలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో సీతారాముల కళ్యాణం కమనీయం

- పలు కాలనిలో స్వామివారి

వివాహ వేడుకలల్లో పాల్గొన్న "మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి"

- వేడుకలకు హాజరైన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

నందిగామ, ఏప్రిల్17(ప్రజాజ్యోతి): షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. అలాగే షాద్ నగర్ మున్సిపల్ పలు కాలనిలల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి.. ప్రతి కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యుగయుగాలకు తరగని వ్యక్తిత్వం ఈ జగాన పరిపాలనకు ఆదర్శం మన శ్రీరామచంద్రమూర్తి జీవితం, ఆ శ్రీరాముడి అనుగ్రహంతో షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆహ్వానితులను ఆయా కల్యాణ మండపాల కమిటీ మెంబర్స్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారిని, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

ఫతేనగర్‌లో ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన పండాల సతీష్ గౌడ్

బాలానగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలలో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై రాములవారి కళ్యాణాన్ని ఆలయ నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హనుమాన్ ఆలయం, రామాలయాలను దర్శించుకుని శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

శ్రీ సీతారాముల ఆశీసులు ప్రజాలందరిపై ఉండాలి

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : జగదభి రాముడు శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొని రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావు, ఏకాంత్ గౌడ్, బాష్పక యాదగిరి, ముకన్న, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే రామావతారం

- పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సీతామాత వారి తరఫున పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాధవి దంపతులు, శ్రీరాముల వారి తరఫున దేవాలయ అధ్యక్షుడు ధర్మారావు, పద్మ దంపతులు కళ్యాణంలో మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితులు వెంకటాచార్యులు, గంగాధర్ సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి గృహం నుండి పట్టు వస్త్రాలు సీతారాముల కళ్యాణార్థం ఊరేగింపుగా అంగరంగ వైభవంగా తీసుకొని వచ్చారు. ఈ కళ్యాణం లో పాపిరెడ్డి నగర్ లోని మహిళలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఆ తరువాత అన్న ప్రసాద కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి స్వామివారిని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని మరియు ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురువాలని ఆ భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రామిరెడ్డి, కోశాధికారి కిరణ్ , మాయ రాజయ్య, కేసిరెడ్డి హనుమంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏసి రెడ్డి భూపాల్ రెడ్డి, భగవంతు రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, వావిల్ల బుగ్గయ్య, రాజనర్సింహారెడ్డి, మల్లేష్ యాదవ్, మాయ బాల నరసయ్య, అక్కి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, నర్సింహులు, రవీందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అనంతరాములు, ఇంద్రసేనారెడ్డి, హనుమత్ రెడ్డి, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, స్వామి, యాదగిరి వడ్డెర, నాగరాజు, సాయి రెడ్డి, సతీష్ రెడ్డి, శేఖర్ రెడ్డి రాములు, లక్ష్మణ్ మేస్త్రి, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,వీరన్న, ఆంజనేయులు, యాదగిరి,భాస్కర్, ప్రభాకర్ లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ చారి, లక్ష్మీ రెడ్డి, శ్రీలత రెడ్డి,లక్ష్మమ్మ యాదవ్, శోభా రెడ్డి,ఇందిరా,ప్రభావతి, భూలక్ష్మి,మణెమ్మ, పద్మ,లావణ్య మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మాన్ని తూచా తప్పకుండా

పాటించిన ప్రజా పాలకుడు శ్రీరామచంద్రుడు

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : తను నమ్మిన ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించి ఏకపత్నీవ్రతుడు శ్రీరామచంద్రుడు అని సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి రామాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, దేవాలయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 439 ఏళ్ల చరిత్ర గల ఈ రామాలయాన్ని ఇంత అత్యద్భుతంగా గ్రామస్తులు సహకారంతో పునర్ నిర్మించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని అభినందించారు. దేవాలయం బాగుంటే ఊరు బాగుంటుందని ఊరు బాగుంటే దేశం బాగుంటుందని, భక్తి అన్న విత్తనం మానవత్వాన్ని పెంచుతుందని అందుకనే మన దేవాలయాల్ని కాపాడుకుని భావితరాలకి ఆదర్శంగా నిలవాలని అన్నారు.

సీతారాముల అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్
- స్టేషన్ తిమ్మాపూర్‌లో ఘనంగా రాములోరి కళ్యాణం
- అన్నదాన ప్రభు వైస్ చైర్మన్ డోలి రవీందర్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) ఆ ఆదర్శ మూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లో వైస్ చైర్మన్ డోలి రవీందర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రభు వైస్ చైర్మన్ డోలి రవీందర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇచ్చిన మాటకు కట్టుబడి జనరంజక పాలన సాగించిన గొప్ప ప్రజాపాలకుడు శ్రీరాముడు అని అన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు మనందరికీ ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వసుపుల మహేందర్,పాశం గణేష్,గాలిగూడెం శేఖర్, ఇరిగిజ్జ రమేష్,నర్సింగ్ రావు, వసుప్పుల సుధాకర్, బుర్గుల సురేష్,సిహెచ్ సురేష్,వన్నడ వెంకటేష్,బూర్గుల రాజు, పాశం రాజు, పొన్న నరసింహారెడ్డి, పాశం శ్రీధర్, పాశం ఆంజనేయులు,పాశం కరెంట్ రాజు,దివిటి రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాముడు ఆదర్శప్రాయుడు

- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- చేవెళ్ల హనుమాన్ దేవాలయంలో కన్నుల పండుగగా శ్రీరాములోరి కళ్యాణ మహోత్సవం

చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా చేవెళ్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని శ్రీరాముడు ఆదర్శప్రాయుడని అన్నారు. దేవాలయ సభ్యులు గ్రామ ప్రజలు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు పాండు రంగారెడ్డి బిజెపి యువనేత వైభవ్ రెడ్డి కుటుంబ సమేతంగా సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు మరియు తలంబ్రాలు అందించి ప్రత్యేక పూజలు పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... లోక కళ్యాణం కోసం ఎన్నో కష్టాలు త్యాగాలు కోర్చిన శ్రీ సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని అన్నారు. శ్రీరాముని అనుగ్రహంతో అన్నింటా శుభం జరగాలని, శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం ప్రసాదించేలా జీవించాలని శ్రీరాముని వేడుకున్నానని తెలిపారు. అలాగే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుచే జూయి యాప్ ప్రారంభం

- ఈవీ వాహనాల కొనుగోళ్ల కోసం ప్రత్యేకంగా ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : సుస్థిర రవాణా దిశగా వినూత్నమైన ప్రమాణాలతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసే బయ్యింగ్ అసిస్టెంట్ యాప్ 'జూయి యాప్'ను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వేదికగా ఈ యాప్ ను ఆవిష్కరించడం గర్వకారణం అన్నారు. కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరి అవసరం అన్నారు. ఇంధన ఆధారిత వాహనాలు పర్యావరణానికి ముప్పు అన్నారు. జూయి యాప్ వ్యవస్థాపకులు మహంత్ మల్లికార్జున, ప్రణయ్ కొమ్ముల మాట్లాడుతూ ఈ యాప్ దాదాపు అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ టూ–వీలర్ బ్రాండ్‌లతో పనిచేస్తుందన్నారు. జూయి యాప్ అపోహలను పరిష్కరించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలకు దగ్గర చేయడంలో సహాయం చేస్తుందన్నారు.

రవీంద్రనాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్‌లు

- అనంత పద్మనాభ స్వామి ఆలయ పాలకవర్గానికి చేదోడుగా రవీంద్రనాథ్ రెడ్డి
- తండ్రి శ్యాంసుందర్ రెడ్డికి తగ్గ తనయుడిగా గుర్తింపు
- రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురి శుభాకాంక్షలు

కొత్తూరు ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తనయుడు మామిడి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని బుధవారం పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయంలో మాజీ ఉప సర్పంచ్ లు కుమ్మరి రమేష్,పాముల రమేష్,నందిగామ సుధాకర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రవీంద్రనాథ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రసిద్ధి చెందిన అనంత పద్మనాభ స్వామి ఆలయ పాలకవర్గానికి చేదోడుగా రవీంద్రనాథ్ రెడ్డి ఉంటూ వస్తున్నారు. తండ్రి మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకుంటున్నాడు. ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమంలో ముందుండి తన వంతు సహాయాన్ని అందిస్తున్న రవీంద్రనాథ్ రెడ్డికి పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాటేస్తున్న కంపెనీలు

- తాండూర్‌లో ఆసియన్ బ్రౌన్ ఫ్యాక్టరీ
- చందన్వెల్లిలో కుందన్ టెక్స్టైల్స్ శ్రీ కృష్ణ డ్రగ్స్ పరిశ్రమలు
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి
- పర్యావరణ నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర పర్యావరణ నియంత్రణ బోర్డ్ సెక్రెటరీ బుద్ధ ప్రసాద్ ఐఏఎస్ అధ్యక్షతన మంగళవారం బోర్డ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ నియంత్రణ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని తాండూరులో ఆసియన్ బ్రౌన్ ఫ్యాక్టరీ వల్ల చాలా కాలుష్యం ఏర్పడుతుందని దానివల్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు స్కూలు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. చందన్వెల్లి గ్రామంలో కుందన్ టెక్స్టైల్స్ శంషాబాద్ లోని శ్రీకృష్ణ డ్రగ్స్ ద్వారా పర్యావరణ కాలుష్యం జరుగుతుందని వాటిపై చర్యలు తీసుకోవాలని బోర్డ్ సమావేశంలో పర్యావరణ బోర్డు సెక్రెటరీకి తెలియజేశారు. అలాగే శంకర్పల్లి మోకిల గ్రామంలో నిర్మిస్తున్న విల్లాలు అపార్ట్మెంట్స్ నిర్మాణ వ్యర్థం మొత్తం గండిపేట చెరువులోకి వదులుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై బోర్డ్ స్పందిస్తూ సభ్యులు అంతా మోకిల గ్రామంలోని నిర్మాణాలను సందర్శించి వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జల వాయు కాలుష్యాలను నిరోధించేందుకు పటిష్ట చట్టాలు ఉన్నాయని ప్రజలను ఇబ్బందులకు గురిచేసే పరిశ్రమలను అడ్డుకునే అధికారం బోర్డుకు ఉందని హెచ్చరించారు.

ఘనంగా ఎస్బిపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం

- పాల్గొన్న జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ
- కళ్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేత
- జడ్పిటిసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- హాజరైన తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో జరిగిన రాములోరి కళ్యాణోత్సవానికి జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు తలంబ్రాలు అందజేశారు. కళ్యాణం లో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆమె స్వామి వారిని కోరుకున్నారు. తదుపరి గ్రామ పుర విధుల గుండా శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు లింగారం సురేష్ గౌడ్,గ్రామస్తులు, యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరించిన విద్యుత్ అధికారులు

- ప్రజాజ్యోతి ఎఫెక్ట్

మొయినాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో పడిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ అధికారులు పునరుద్ధరించారు. ఇటీవల యెన్కెపల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్ని రోజులుగా ట్రాన్స్ఫార్మర్ కింద పడిపోయిన పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని ప్రజా జ్యోతి ఇటీవల ప్రముఖంగా ప్రచురించింది. దీంతో స్పందించిన విద్యుత్ ఏఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పునరుద్ధరించారు. అక్కడ ఉన్న రెండు ట్రాన్సఫార్మర్లలో ఒకటి పనిచేయకపోగా ఆ స్థానంలో మరొకటి అమర్చారు. కిందపడిపోయిన ట్రాన్స్ఫార్మర్ ను తొలిగించారు. దీంతో విద్యుత్ సరఫరాలో లో ఓల్టాజ్ సమస్య ఇకమీదట ఉండదని విద్యుత్ ఏఈ తెలిపారు.



జోగినాథ రథోత్సవానికి సర్వం సిద్ధం

– నేడు రాత్రి 9:30గంటలకు రథోత్సవ ప్రారంభం

అందోల్, ప్రజాజ్యోతి: సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట పట్టణంలో ఈరోజు రాత్రి 9:30గంటలకు జరిగే రథోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినవి. రతోత్సవ కార్యక్రమానికి ముందు పట్టణ ముఖద్వారం వద్ద రథానికి శిఖర స్థాపన కార్యక్రమం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమాన్ని సోమవారం ఆలయకమిటీ సభ్యులు నిర్విఘ్నంగా పూర్తిచేశారు. జోగిపేట పట్టణంలో జరిగే ఈ రథోత్సవం పట్టణానికి నాలుగు ద్వారాలలో ఒకటైన గౌని ముఖ ద్వారం వద్ద ప్రారంభమై భక్తుల జయజయ నాదాల నడుమ కదులుతూ పోచమ్మ గల్లీ మీదుగా హనుమాన్ చౌరస్తా దాటుతూ జోగినాథుని గుట్టపైకి చేరుకుంటుంది. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలి వస్తారు. రథోత్సవ కార్యక్రమం మధ్యరాత్రి పూర్తవుతుంది. రథోత్సవం పూర్తయ్యే వరకు నగరం భక్తజనసందోహంతో నిండుకొని ఉంటుంది.

జోగినాథ ఆలయ ప్రశస్తి:

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట పట్టణం స్థానిక జోగినాథ గుట్టపై స్వయంబుగా వెలసిన జోడులింగాలు పానవట్టం లేకుండా శివపార్వతుల ప్రతిరూపాలుగా ఎంతో ప్రాచుర్యం పొందాయి. ఇక్కడ శివుడు మరియు పార్వతి పానవట్టం లేకుండా జోడు లింగాల రూపంలో దర్శనమిస్తారు. ఆలయం కాకతీయుల కాలంలో నిర్మించబడినది. ద్రావిడ నిర్మాణ శైలిలో నిర్మించిన ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో గోపురాలు ఉంటాయి. ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు, దత్తాత్రేయుడు కొలువ తీరి ఉంటారు. సుమారు 400 ఏళ్ల క్రితం జోగినాథ గుట్టపై ఈ జోడు లింగాలు స్వయంబుగా వెలిశాయి. ప్రస్తుతం జోగినాథ స్వామి ఆలయం అద్భుతంగా విరాజుల్లుతోంది. ఏటా ఈ జాతరను మార్చి, ఏప్రిల్ నెలలో నిర్వహిస్తారు ఈ జాతర 10 రోజులపాటు కన్నుల పండగలా జరుగుతుంది.

రథోత్సవం..

జాతరలో భాగంగా రథాన్ని పట్టణ పురవీధుల గుండా జోగినాథ రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు ఈ రథోత్సవ కార్యక్రమం ఎంతో ప్రత్యాథిగాంచినది. ఇనుప లోహంతో నిర్మించిన 52 అడుగుల ఈ రథం రాష్ట్రంలోనే అత్యంత పెద్ద లోహ రథంగా గుర్తింపు పొందినది. భారీ ఎత్తుగా తయారు చేయించిన ఈరతానికి ఐదు అంతస్తులు ఉంటాయి. ప్రతి అంతస్తులో ఒక్కొక్క దేవత మూర్తి ప్రతిమలైన నందీశ్వరుడు, విఘ్నేశ్వరుడు, జోగినాథ దేవతామూర్తుల ప్రతిమలు, నాగసర్పం, దుర్గామాత ప్రతిమలు ఏర్పాటు చేశారు. జోగిపేట ముఖద్వారం వద్ద నుండి ఈ రతోత్సవం ప్రారంభమై పోచమ్మ గల్లీ మీదుగా హనుమాన్ చౌరస్తా దాటుతూ జోగినాథుని గుట్టపైకి చేరుకుంటుంది. రథోత్సవ అనంతరం ఈ నెల 19న ఎడ్లబండ్ల ఊరేగింపు, 20న అగ్నిగుండ ప్రవేశము, 21న శివపార్వతుల కళ్యాణోత్సవము, 22న నాట్యప్రదర్శన మరియు లంకాదహనం, 23న కుంకుమార్చనతో ముగిసే ఈ జోగినాథుని జాతర వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. జోగినాథుని జాతర సందర్భంగా జోగిపేట పట్టణం సుందరంగా ముస్తాబైనది. రంగురంగుల దీప కాంతులతో పట్టణంలోని రోడ్లకు ఇరువైపులా కూడల్ల నడుమ లైట్ల ద్వారా వివిధ ఆకృతులలో ఏర్పాటు చేసిన బొమ్మలతో నగరం దేదీప్యమానంగా విరాజిల్లుతుంది.

యెన్నెపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణం

– శ్రీరామ నామస్మరణతో మారు మ్రోగిన యెన్నెపల్లి

మొయినాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): మొయినాబాద్ మండల పరిధిలోని యెన్నెపల్లి గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి శ్రీరాముని ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసారు. ఆలయంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో ఆలయం మారుమ్రోగింది. శ్రీరాముని కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణాన్ని తిలకించిన అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము. కుమ్మరి శ్రీనివాస్. కావలి సుభాష్ ముదిరాజ్. ఈదులకంటి రాము. రవి ముదిరాజ్. కుమ్మరి దేవేందర్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి అసెంబ్లీ కో-అబ్జర్వర్‌గా గొల్ల జాన్ నియామకం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : పార్లమెంటు లోక్‌సభ ఎన్నికలు -2024ని నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం ఉదయగిరి అసెంబ్లీకి కో-అబ్జర్వర్‌గా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ నియమితులయ్యారు. నన్ను నమ్మి ఈ మంచి అవకాశం ఇచ్చినందుకు ఏఐసీసీ నాయకత్వానికి గొల్ల జాన్ కృతజ్ఞతలు తెలిపారు.

సీతారాముల కళ్యాణం కమనీయం రమణీయం

యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): సీతారాముల కల్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని మొండి గౌరెల్లి లో సీతారాముల కల్యాణోత్సవం కొలను పుష్పలత బుచ్చిరెడ్డి, విమల మేఘనాథ్ రెడ్డి, మంజుల రామ్ రెడ్డి, రమాదేవి మల్లారెడ్డి, ప్రసన్న శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. ప్రజలు భక్తులు విశేషంగా పాల్గొనగా కల్యాణోత్సవాన్ని తిలకించారు. సీతారాముల వివాహం తరించడం వల్ల సకల శుభాలు సకల సంపదలు చేకూరుతాయని వేద పండితులు పేర్కొన్నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా, ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాములోరి కళ్యాణం ఉత్సవంలో

పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, తారానగర్,ఆదర్శ నగర్, బాపునగర్, సురభి కాలనీ, ఆర్ జి కే, పాపిరెడ్డి కాలనీ, నల్లగండ్ల హుడా,శ్రీరామ్ నగర్ కాలనీ, ఏ పి హెచ్ బీ కాలనీ వివిధ కాలనలలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన "శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో" కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు.శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులకు పాత్రులయ్యారు .పచ్చటి పందిళ్లు.. ముత్యాల తలంబ్రాలు..వేదపండితుల మంత్రోచ్చారణలు.. మేళతాళ ల సందడి..అశేష భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా సాగాయి అని అందరి యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నలుమూలల రాములోరి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. జగధబిరాముడి పెండ్లి వేడుకను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. జై శ్రీరాం.. జై జై శ్రీరాం నినాదాలు చేస్తూ భక్తిభావం చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మరియు డివిజన్ ప్రజలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని కార్పొరేటర్ తెలిపారు.సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రామ్ మెహన్ రెడ్డి, గోపాల్ యాదవ్, కొండల్ రెడ్డి,రాగం అభిషేక్ యాదవ్, పవన్, మహేష్, జనార్ధన్ రెడ్డి, యాదగిరి గౌడ్,జనార్ధన్ గౌడ్, విజయందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజు ముదిరాజ్, మహేష్ చారీ, రవి,కుమార్, కోదండరాం,వెంకట్ రెడ్డి, శేఖర్,రంజిత్, రవి కిరణ్, సురేందర్,మహేందర్ సింగ్, సత్యనారాయణ, రమేష్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

ఈడెన్ గార్డెన్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కీసర,ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి) శ్రీరామనవమి సందర్భంగా ఆదర్శమూర్తి అయిన శ్రీరాముని జన్మదిన,వివాహ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. బుధవారం కీసర మండల పరిధిలోని చీర్యాల ఈర్డెన్ గార్డెన్లో ప్రెసిడెంట్ రామిడి బాల్ రెడ్డి,వేద పండితులు రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో కమనీయం రమణీయంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని తరపున హరి శ్రీప్రియ ఫణీంద్ర,సీతమ్మ తరపున మాధవిలత సురేష్ దంపతులు కళ్యాణంలో పాల్గొని వివాహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల తరఫున కీసరి సుదర్శన చారి స్వామివారికి పుస్తే మెట్టెలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, మహిళలు చిన్నారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు.అనంతరం కాలనీ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన,భోజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, ఈడన్ గార్డెన్ సాంస్కృతిక అధ్యక్షులు జానీరెడ్డి, ట్రెజరర్ రషీద్ షేక్, కార్యదర్శి మహేందర్ రెడ్డి, రాంరెడ్డి, కమల్ కుమార్,శ్రీశైలం,సాయి గౌడ్,బండి రాజు, రవికుమార్ చారి,బలవంత్ రెడ్డి, నరేందర్, వేణు కుమార్ చారి,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతా రాముల వారి కళ్యాణం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి డివిజన్ అస్ బెస్టస్ కాలనీలోని భక్త ఆంజనేయస్వామి ఆలయం లో ప్రదాన అర్చకులు వేల్పూరి రాము ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించారు. వైబవోపెతంగా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకుల తొ పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ ఎం పాండు, ప్రసిడెంట్ ఈ పాండు, కమిటీ సభ్యులు వై ఎచ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, సిద్ధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి సందర్భంగా పలు ప్రాంతాల్లో

సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) శ్రీరామ నవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు నర్సారెడ్డి వీరారెడ్డి,అసెంబ్లి కో ఆర్డినేటర్ బత్తుల చిరంజీవి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి మహేశ్,మిద్దెల సీతారాం రెడ్డి,బండ్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

– వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట్ హనుమాన్ టెంపుల్, కౌసల్య కాలనీ, బాచుపల్లి అంగన్వాడి స్కూల్, కేటీఆర్ కాలనీ, సుఖి 9 కమ్యూనిటీ, ఈశ్వర్ విల్లాస్, నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికాంత్, 22వ డివిజన్ అధ్యక్షులు శ్రీకర్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించిన అనిల్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని దూబె కాలనీలో సీతారామ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించిన దుబ్బే కాలనీ సభ్యులు కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ ముదిరాజ్. పచ్చటి పందిళ్లు ముత్యాల తలంబ్రాలు వేద పండితుల మంత్రాలతో మేళ తాళాలు సందడి లో అశేష భక్త జనుల మధ్య జయ జయ ధ్వనుల తో సీతారామ కళ్యాణము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ... లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కొర్చిన సీతారాముల పవిత్ర బంధం అపారమైనదని రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన అన్నారు. సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా సీతారామచంద్ర మూర్తులను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అడ్వైజర్ సైలెస్ తివారి, రూపేష్ దుబే, టెంపుల్ అధ్యక్షులు పెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి రాయల ప్రవీణ్ కుమార్, కాలనీ అధ్యక్షులు రెడ్డి ప్రసాద్, మల్లికార్జున చారి, జి వెంకటస్వామి ,జి రాజు, పిల్లి సాయి, పిల్లి ఏకాంతం, పి కృష్ణ, అంజయ్య ముదిరాజ్, చెన్నకేశవులు, సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పరిధిలో వ్యక్తి దారుణ హత్య

– బావను గొడ్డలితో నరికి హత్య చేసిన బామరిది

చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలంలోని ఊరేళ్ళ గ్రామ సమీపంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గ్రామ శివారులో ఉన్న ఓ ఫామ్ హౌస్ లో చేవెళ్ల గ్రామానికి చెందిన అంబేద్కర్ వాది కడమంచి నారాయణ దాస్ (46) అనే వ్యక్తి రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు కథనం ప్రకారం నారాయణదాసు, భాస్కరు ఒకరికొకరు మేన బావబామ్మర్ది లు అవుతారు. తేదీ 16.04.2024 పని నిమిత్తమై కలిసి ఊరెళ్ళలోని నారాయణదాసు తన ఫామ్ హౌస్ కి వెళ్లి అక్కడ భూమి విషయంలో డబ్బుల గురించి ఇద్దరు మాట్లాడుకుంటుండగా గొడవ పడి ఒకరినొకరు నెటుకొవడం జరిగింది. ఆ క్రమంలో భాస్కర్ గొడ్డలితో నారాయణదాసు గొంతు పై నరికాడు. కొద్ది సేపటి తరువాత భాస్కర్ చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లి తానే తన బావ అయినా నారాయణ దాస్ ను హత్యచేసానని లొంగిపోయాడు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం.. తరించిన భక్తజనం

– నల్లవెల్లిలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని నల్లవెల్లిలోని బొగ్గుల గుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అశేష భక్తజన సందోహం నడుమ వేదపండితుల మంత్రోచ్చరణాలతో రామనామ స్మరణం మార్మోగగా సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణోత్సవంలో ముఖ్య అతిధులుగా ఏసీపి రాజు, సిఐ శంకర్ కుమార్, ఎస్ఐ వెంకటనారాయణ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భాజా భజంత్రీలతో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. సీతారాముల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా..భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. నజ్దిక్ సింగారంలో తాజా మాజీ సర్పంచ్ అరుణ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో, నందివనపర్తిలో బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా.. యాచారం, గున్గల్ , మొగుల్లవంపు మేడిపల్లి ఇతర అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి శ్రీరాముడు..

– జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్

అందోల్, (ప్రజాజ్యోతి) భారతీయులందరి ఆదర్శమూర్తి, లోకరక్షకుడు శ్రీరాముడు అని జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ అన్నారు. బుదవారం శ్రీ రామ నవమి సందర్భంగా అందోల్ మండలం జోగిపేట పట్టణంలోని శ్రీ వీర హనమాన్ దేవస్థానంలో భక్తజన సందోహం నడుమ కన్నులపండగగా జరిగిన శ్రీరామ నవమి వేడుకలో ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ చంద్రులవారు ఈ నేలపై నడయాడిన దైవం, అందరికీ ఆదర్శ ప్రాయం అని రాములవారి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట బీజేపీ పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్, అందోల్ మండల అధ్యక్షుడు శివచందర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జగన్నాథం, సీనియర్ నాయకులు ప్రభాత్, మానేయ్య, గాజుల నవీన్, సుమన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించిన ప్రజా పాలకుడు శ్రీరామచంద్రుడు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) తను నమ్మిన ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించి ఏకపత్నీవ్రతుడు శ్రీరామచంద్రుడు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శ్రీరామనవమి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి హనుమాన్ దేవాలయంలో రాములోరి కళ్యాణం లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయం బాగుంటే ఊరు బాగుంటుందని ఊరు బాగుంటే దేశం బాగుంటుందని, భక్తి అన్న విత్తనం మానవత్వాన్ని పెంచుతుందని అందుకనే మన దేవాలయాల్ని కాపాడుకుని భావితరాలకి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్ లు సుదర్శన్ గౌడ్,జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి జనార్దన్ చారి,బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, కరోళ్ళ సురేందర్,నరసింహ, నవీన్ చారి,రాజు యాదవ్, జగన్ గౌడ్,చింత సాయి తేజేశ్వర్,మాసుల లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో రామరాజ్యం రావాలి - కొండా

షాబాద్:ఏప్రిల్ 17 (షాబాద్ ప్రజా జ్యోతి) శ్రీరామనవమిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని సీతారాంపూర్ రామాలయంలో బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ,, కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజలందరికీ ధర్మబద్ధమైన జనరంజక పాలన అందాలన్నారు. సీతారాంపూర్ రామాలయం చెందిన భూములు స్థానికులకు దక్కాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వాలు కబ్జా కోరుల్లా పారిశ్రామికవేత్తలకు సీతారాంపూర్ భూములను అప్పగించిందని వాటన్నింటినీ తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాశ్వతంగా భూములను అప్పగించకుండా లీజుకు ఇవ్వడం ద్వారా రైతులకు రామాలయానికి ఆదాయం దగ్గర చూడాలని ఆయన కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు చేవెళ్ల బిజెపి నాయకులు కార్యకర్తలు సీతారాంపూర్ ఆలయం సందర్శించి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గాజులరామారంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంద్రసేన గుప్తా, ఇంద్రసేనారెడ్డి, పెంటారెడ్డి రాజిరెడ్డి, కూన రఘు గౌడ్, యాం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

తీగాపూర్‌లో వైభవంగా రాములోరి కళ్యాణం

- తాజా మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో శ్రీరామనవమి సందర్భంగా రాములవారి కళ్యాణం లో తాజా మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంబించిన నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్

అందోల్, ఎప్రిల్17 (ప్రజాజ్యోతి): అందోల్ మండల బిజెపి పార్టీ కార్యాలయాన్ని బ్రాహ్మణ్ పల్లి ఎక్స్ రోడ్ లో బుదవారం సాయంత్రం అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు శ్రీరామనవమి మంచిరోజు కావడంతో అందోల్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించుకోవడం జరిగిందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఈ ప్రాంతం మద్యలో ఉంటుందని కార్యకర్తలకు, పార్టీ కార్యక్రమాలకు అనువుగా ఉంటుందని, పార్టీ కార్యాలయం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో అందోల్ మండల అధ్యక్షులు శివచందర్, పట్టణ అధ్యక్షులు శివశంకర్, మండల ఉపాధ్యక్షులు వని రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నందకుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జగ్గన్నాథం, సీనియర్ నాయకులు గుండెగళ్ల నర్సింలు, మాజీ ఎంపిటిసి భూమయ్య, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, నాయకులు శ్రీకాంత్, నారాయణ గౌడ్, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాముడి జీవితం అందరికి ఆదర్శప్రాయం

- మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

- హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

కొత్తూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) రాముడి జీవితం అందరికి ఆదర్శప్రాయం అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి హనుమాన్ దేవాలయంలో రాములోరి కళ్యాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సామజిక విలువను తూచా తప్పకుండ ఆచరించి, ధర్మాన్ని విలువలను కాపాడేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహొన్నత ప్రజా పాలకుడు సీతరామచంద్రుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్,మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్,జగన్,జనార్దన్ రెడ్డి, బ్యాగరీ యాదయ్య,మాసుల లక్ష్మయ్య,సురేందర్, వీరమొని వెంకటేష్,వీరమని శ్రీను ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్,నరసింహ గౌడ్, అంజయ్య ముదిరాజ్, చింత సాయి తేజశ్వర్,బాలు,గణేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనాదక్షకుడు..శ్రీరాముడు ఆదర్శప్రాయుడు

- శ్రీరాముని దీవెనతో అనింటా శుభం జరగాలి

- ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

- శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామ చంద్ర స్వామి కళ్యానోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : “ లోకరక్షకుడు.. సుపరిపాలనాదక్షకుడు..ధర్మనిరతుడు అయిన శ్రీరాముడు అంటే సర్వ జగద్రక్ష అని, శ్రీ రామ నామామృతం సకల పాపాలను హరించి వేస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకమని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు..శ్రీరామ నవమి సందర్భంగా సిద్ధిపేట పట్టణం లో ఆలయాల్లో జరిగే కళ్యానోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాముడు హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామ తత్వం., కష్టం లో కలసి నడవాలన్నది సీతా తత్వం అని.శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం తో ముందు కు సాగి విజయం సాదించారని శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీరాముని అనుగ్రహం తో అన్నింటా శుభం జరగాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. - 25 దేవాలయాలు, 4 గంటలు శ్రీరామ నామ స్మరణ తో నిమగ్నం ప్రజల ఆత్మీయ పలకరింపు సిద్ధిపేట పట్టణం లో 4 గంటల పాటు 25 ఆలయాల్లో జరిగి శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యానోత్సవాల్లో పాల్గొన్నారు. ఒక వైపు శ్రీరామ నామ స్మరణ, మరో వైపు ప్రజలతో ఆత్మీయ పలకరింపు. తో భక్తి పారవశ్యం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శ్రీ పంచముఖ హనుమాన్ హౌసింగ్ బోర్డు కాలనీ, రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం, శ్రీ అభయ ఆంజనేయ స్వామి హరిప్రియ నగర్, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం శివాజి నగర్, హనుమాన్ టెంపుల్ శివాజీ నగర్, శ్రీ దక్షణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయం శ్రీనగర్ కాలనీ, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి టెంపుల్ గణేశ్ నగర్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ నగర్, శ్రీ షిర్డీ సాయి బాబా టెంపుల్, గాంధీ నగర్ - సంతోష్ నగర్ - కాళ్ళకుంట్ల కాలనీ లలో హనుమాన్ దేవాలయం లో, నాసర్ పుర హనుమాన్ దేవాలయం, గంజి హనుమాన్ , శ్రీ రామాలయం - పారుపల్లి విధి, శ్రీ రామ రాజు రావిచెట్టు హనుమాన్ దేవాలయం, నర్సాపూర్ హనుమాన్ దేవాలయం, ఆలయల్లో పాల్గొన్నారు

శ్రీ రాముడు ఆదర్శనీయుడు

జగదేవపూర్, ఏప్రిల్17(ప్రజాజ్యోతి): ప్రజల కష్ట సుఖాలే పరమార్థంగా, పితృవాక్య పాలన చేసిన శ్రీరాముని జీవితం ఆదర్శనీయుమని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. శ్రీ రామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి వెంకట్రామరెడ్డి ప్రణీత రెడ్డి దంపతులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. జగదేవ్ పూర్ మండలంలోని జంగంరెడ్డి పల్లి లోని రామునిబండలో జరిగిన సీతా రాముల కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటే మాట ఒకటే బాణం ఏక పత్ని వ్రతుడైన శ్రీరాముడు జీవితాంతం ధర్మాన్ని నమ్ముకున్నాడన్నారు. ధర్మం కోసమే యుద్ధం చేశాడు. ధర్మయుద్ధంలో విజయం సాధించాడన్నారు. మానవ అవతారం ఎత్తిన శ్రీరాముడు నడిచిన దారి, నమ్ముకున్న ధర్మం, ఆయన గుణగణాలతో మహా విష్ణువు ఏడవ అవతారంగా ప్రసిద్ధి చెందాడన్నారు. పితృ వాక్య పరిపాలనకు తండ్రి దశరథుడి మాటకు కట్టుబడి శ్రీ రాముడు అయోధ్య రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం వెళ్లారని, ఆస్తులు, అధికారం, రాజభోగాలు ముఖ్యం కాదని విలువలే ప్రధానమని ఆయన జీవితం చాటుతుందన్నారు. శ్రీరాముడు తన రాజ్యంలోని ప్రజలను తన కన్నబిడ్డల్లా, తన కంటిపాపల్లాగా చూసుకున్నాడని, వారి శ్రేయస్సు కంటే తన వ్యక్తిగత జీవితం, తన ఆనందం గురించి ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. అందుకే శ్రీ రామరాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటారన్నారు.శ్రీ రాముని బాటలో ప్రజలంతా సాగాలని కోరారు. సీతా రాముల ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు. ఈసందర్భంగా వెంకట్రామరెడ్డి-ప్రణీత రెడ్డిలను, వంటేరు ప్రతాప్ రెడ్డిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణా రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచులు కుమార్, నరేష్, యాదవ రెడ్డి, చంద్రశేఖర్, సత్యం, భిక్షపతి నాయకులు నాగరాజు, కనకయ్య, గణేష్, సుమన్ , వెంకటేష్ గౌడ్, యువరాజ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్ పాల్గొన్నారు.

కాకతీయలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

KAKATIYA GROUP
katiya Gradua Day
Celebrations -

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో మంగళవారం సాయంత్రం గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ..ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ క్లాసులకు, ప్రమోషన్ క్లాసులకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ .చిన్ననాటి నుండి విద్యార్థులను చదువు, సంస్కృతి,సేవా తత్పరతను,అలవడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ఉద్బోధించారు. ప్రమోషన్ క్లాసులకు వెళుతున్న విద్యార్థులకు,సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థులు కష్టపడి,ఇష్టపడి చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాములపర్తి గ్రామంలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

మర్కుక్,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం ఉదయం 9:30 గంటలకు లెంకల సాయిలు పెద్ద కుమారుడు లెంకల భాను ప్రసాద్ (23) కరెంట్ షాక్ తో మృతి చెందాడు.ఇంటివద్ద సంపు మోటరు రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు.యువకుని మృతితో పాములపర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. కళ్ళముందే కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు గ్రామ ప్రజలను కలచివేశాయి.

నయన మనోహరం శ్రీ సీతారాముల కల్యాణం!

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక: పరమానంద స్వరూపుడు%ా% సద్గుణ సంపన్నుడు%ా% ఆదర్శ ప్రాయుడు అయిన శ్రీరాముడు సీతమ్మ తల్లిల కల్యాణం కొండపాక మండల వ్యాప్తంగా బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ వేడుక కోసం కొండపాక మండలంలోని వివిధ గ్రామాల్లో రామాలయాలన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు పూజ మందిర పీఠంపై పసుపు రాసిన పీటను వేసి కుంకుమతో అలంకరించారు. పీట మధ్యలో చందనంతో అష్టాధళ పద్మంను రాసి దానిపై నూతన వస్త్రాన్ని పరిచి బియ్యాన్ని పోసి పండితులు వేద మంత్రాల సాక్షిగా పెళ్లి వేడుకను ఘనంగా నిర్వహించారు.

దుద్దెడలో శ్రీ సీతారాముల కళ్యాణం..

శ్రీరామనవమి పండుగ సందర్భంగా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణం శ్రీనివాస్ శర్మ, వ్యాస్ నారాయణ శర్మ ల ఆధ్వర్యంలో మంచాల శ్రీనివాస్ దంపతులు, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ లు అంగరంగ వైభవంగా జరిపించారు. గ్రామంలోని మహిళలు మంగళ హారతులు, ఒడి బియ్యంతో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సీతారాముల వారి కళ్యాణాన్ని వీక్షించి భగవంతుని కృపలో పాత్రులు కావడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి బాలాజీ, ప్రతాప్ చందర్, గుండెల్లి ఆంజనేయులు, కాట రమేష్, కాసాని బుచ్చిరెడ్డి, చింతకింది రఘు, పబ్బోజు రాజయ్య, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఆరేపల్లి మల్లేశం, దయ్యాల బాలమల్లు, బూరుగుల వెంకటరమణ, గాజులపాటి మహేందర్, కృష్ణమూర్తి, రాజయ్య, శ్రీనివాస్, బుచ్చిగారి శ్రీకాంత్, రాజు, గజ్వేల్ శ్రీకాంత్, పల్లె బాబు, బుచ్చి గారి శ్రీధర్, దయ్యాల కనకయ్య, బాకీ ప్రభాకర్, బాకిరాజు, నర్సింలు, తో పాటు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

రాయపోల్ దుబ్బాక ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా దుబ్బాక బాలాజీ ఆలయంలో నిర్వహించారు.ఇట్టి బృహత్తర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ సీతారాముల కల్యాణానికి తన స్వగృహం నుండి వేద పండితుల చేత పుస్తె,మట్టెలు తలంబ్రాలకు పూజలు నిర్వహించి బాలాజీ ఆలయానికి వాయిద్యాలతో తీసుకెళ్లడం జరిగింది.స్వామివారి కల్యాణం అనంతరం కల్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలాజీ ఆలయ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్ గారు,16వ వార్డు కౌన్సిలర్ లలిత చంద్రయ్య గారు, 14వ వార్డు కౌన్సిలర్ ఆశా యాదగిరి గారు, అబ్బుల రాజలింగం గారు(%జుఇ-్గాజ%), బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు వారి కుటుంబంతో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం

తొగుట ఏప్రిల్17 (ప్రజా జ్యోతి) . శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలోని శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం ఆలయకమిటీ సభ్యులు అంగరంగవైభవంగా ఘనంగా నిర్వహించారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డినీ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షురాలు చెరుకు విజయమ్మ. ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు స్వామి.మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి. పగాల కొండల్ రెడ్డి. తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగల సాయి కుమార్.చెరుకు నరేష్ రెడ్డి. నిరంజన్ రెడ్డి భూపాల్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ.కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి స్వామి.ఉపల్లయ్య. బొంబాయి వెంకటేష్ తోపాటు తదితరుల పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళుతున్న సింహం గుర్తు ఎంపీ అభ్యర్థి

- ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా
- ఎంపీ అభ్యర్థి గుఱ్ఱపు మచ్చేందర్

Nikon D7500, 18mm, f/5.6, 1/125

"సింహం" గుర్తుకే మన ఓటు
సింహం గుర్తుకే
గుఱ్ఱపు మచ్చేం

నారాయణఖేడ్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న గుఱ్ఱపు మచ్చేందర్ అన్నారు. బుధవారం కల్హేర్ మండలంలోని ఇందిరానగర్ కృష్ణానగర్, మనూర్ మండలంలోని రాణపూర్, బోరంచ, లింగంపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాంగ్రెస్, బిఆర్ఎస్ హయంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. 15 సంవత్సరాలుగా ఆయా పార్టీల గెలుపొందిన సురేష్ కుమార్ శేట్కర్, బిబి పాటిల్ వారి సొంత లబ్ధి పొందారు తప్ప నారాయణఖేడ్ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. వారు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలని సవాల్ చేశారు. ఈసారి సింహం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ లో అభివృద్ధి గురించి ప్రశ్నిస్తానని అన్నారు.అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి నారాయణఖేడ్ నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కోరారు.

అంగ రంగ వైభవంగా కొండంరాజుపల్లిలో సీతారాముల కల్యాణం

కల్యాణ మహోత్సవము

నంగునూరు (ప్రజా జ్యోతి) శ్రీరామ నవమి సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లి గ్రామంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భారీగా తరలివచ్చిన భక్తుల సాక్షిగా అర్చకులు సీతారాముల కల్యాణం జరిపించారు కల్యాణ మండపాల్లో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తు లు తరించిపోయారు గ్రామస్తులు అందరూ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతా రాములు కళ్యాణ మహోత్సవం లో పాల్గొని ఈ ఏట పాడిపంట పశువు దినదిన అభివృద్ధి చెందాలని ఆ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకోవడం జరిగింది కళ్యాణ మహోత్సవము కథనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ భక్తులు ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ భక్తులు తదితులున్నారు.

అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్

హుస్నాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): శ్రీరామ నవమి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ సైత శ్రీ సీతారామచంద్ర ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకట్ పాల్గొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ సీతారాముల దీవెనలు మనందరిపై ఉండాలని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు కొంకటి నళిని దేవి, బోజు రమాదేవి, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్య రెడ్డి, పున్న లావణ్య సది, చిత్తారి పద్మ, మ్యాదర బోయిన వేణు, మ్యాదర బోయిన శ్రీనివాస్, గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, గూళ్ళ రాజు, బొల్లి కల్పన, భూక్య సరోజన, జనగామ రత్నమాల, వల్లపు రాజు, మిరియాల రమేష్, వాల సుప్రజా నవీన్ రావు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్ పాషా, కాషాబోయిన లలిత, బొల్లం శ్రీలత, నాయకులు, పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాముడు ఆదర్శనీయుడు

- శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి దంపతులు

గజ్వేల్ ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) ప్రజల కష్ట సుఖాలే పరమార్ధంగా, పితృవాక్య పాలన చేసిన శ్రీరాముని జీవితం ఆదర్శనీయుమని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు.. శ్రీ రామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి వెంకట్రామరెడ్డి-ప్రణీత రెడ్డి దంపతులు ఉత్సవాల్లో పాల్గొన్నారు..గజ్వేల్ పట్టణంలోని శ్రీ కృష్ణ దేవాలయం, సత్యసాయి మందిరం, దిలాల్ పూర్ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం, నల్లవాగు హనుమాన్ దేవాలయం, పిడిచేడ్ లోని పోచమ్మ దేవాలయం లో, జగదేవ్ పూర్ మండలంలోని జంగంరెడ్డి పల్లి లోని రామునిబండలో, కుకునూర్ పల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్ లో జరిగిన సీతా రాముల కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటే మాట,, ఒకటే బాణం , ఏక పత్ని వ్రతుడైన శ్రీరాముడు జీవితాంతం ధర్మాన్ని నమ్ముకున్నాడన్నారు.., ధర్మం కోసమే యుద్ధం చేశాడు, ధర్మయుద్ధంలో విజయం సాధించాడన్నారు.. మానవ అవతారం ఎత్తిన శ్రీరాముడు నడిచిన దారి, నమ్ముకున్న ధర్మం, ఆయన గుణగణాలతో మహా విష్ణువు ఏడవ అవతారంగా ప్రసిద్ధి చెందాడన్నారు..పితృ వాక్య పరిపాలనకు తండ్రి దశరథుడి మాటకు కట్టుబడి శ్రీ రాముడు అయోధ్య రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం వెళ్లారని, ఆస్తులు, అధికారం, రాజభోగాలు ముఖ్యం కాదు, విలువలే ప్రధానమని ఆయన జీవితం చాటుతుందన్నారు...శ్రీరాముడు తన రాజ్యంలోని ప్రజలను తన కన్నబిడ్డల్లా, తన కంటిపాపల్లాగా చూసుకున్నాడని, వారి శ్రేయస్సు కంటే తన వ్యక్తిగత జీవితం, తన ఆనందం గురించి ఎప్పుడూ ఆలోచించలేదన్నారు..అందుకే శ్రీ రామరాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటారన్నారు..శ్రీ రాముని బాటలో ప్రజలంతా సాగాలని కోరారు..సీతా రాముల ఆశీస్సులతో..మెదక్ నియోజకవర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు.. ఈసందర్భంగా వెంకట్రామరెడ్డి-ప్రణీత రెడ్డిలను, వంటేరు ప్రతాప్ రెడ్డిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గజ్వేల్ లోమున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి- ప్రణీత రెడ్డి దంపతులను సన్మానించారు.. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాబీ వంటేరు యాదవ రెడ్డి, జడ్పీటీసీ పంగ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

150 మంది దంపతులతో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం

- భక్తులకుఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం రాయపోల్

రాయపోల్ ఎప్రిల్ 17 ప్రజా జ్యోతి: రాయపోల్ మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ల ఆలయం వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లోక కళ్యాణర్ధం కోసం 150 దంపతులతో అత్యతంత వైభవంగా కాళ్యాణ మహోత్సవం బుధవారం 150 మంది కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఉరేగింపు ఎదుర్కోళ్లు సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాని మామిడి మోహన్ రెడ్డి దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు 150 మంది దంపతులు కుడా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ దేవాలయం వద్ద ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా సీతారాముల కల్యాణాన్ని మామిడి మోహన్ రెడ్డి దంపతులు నిర్వహించారు అదేవిధంగా గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

కళ్యాణం కమనీయం

మర్కూక్ ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)ఎర్రవల్లి గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో 47వ శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవ విగ్రహాలను ఎదుర్కోల్లు నిర్వహించి, అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం మహ అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.ఆంజనేయ స్వామి కి మకర తోరణం బహుకరణ: గ్రామానికి చెందిన అమ్మనగారి అశోక్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,ఎగుమామిడి నర్సింహారెడ్డి లు ఆంజనేయ స్వామి వారికి వెండి మకర తోరణం సమర్పించడం జరిగింది.స్వామి వారి కృప ఎల్లప్పుడు అందరిపైన ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

సీతారాముల కళ్యాణోత్వంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇంచార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి సంబరాలు అంబరాన్ని అంటాయి సిద్దిపేటలో నాసరపూర్ హనుమాన్ దేవస్థానం,కుశాల్ నగర్ లో శ్రీ బాల ఆంజనేయస్వామి దేవస్థానం, సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ముఖ్య అతిథిగా కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, మహారాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు . అన్నదానం,పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో సీతారాముల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భక్తులు, కెవిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

వెంకట్రావు పేట లో ఘనంగా సీతారాముల కళ్యాణం

తొగుట ఏప్రిల్17 (ప్రజాజ్యోతి) . శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవం మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలోని శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం ఆలయకమిటీ సభ్యులు వైభవంగా ఘనంగానిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తోపాటు మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు బిజెపి జిల్లా నాయకుడు కత్తుల రమేష్ క్యాస శివానందం తడకమట్ల జగదీష్ డాక్టర్ రాజేష్ బండారి స్వామి గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

అట్టహాసంగా బిజెపి అభ్యర్థల నామినేషన్లు

కేంద్రమంత్రులు పాల్గొనేలా ప్లాన్

హైదరాబాద్,ఏప్రిల్17: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. గురువారం నుంచి నామినేషన్ల ఘట్టం కూడా మొదలుకానుంది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టాలని నిర్ణయించారు. నామినేషన్లు వేసే అబ్యర్థుల కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొనేలా ప్లాన్ చేశారు. తెలంగాణ బీజేపీ నామినేషన్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి సరికొత్త రీతిలో నామినేషన్లను వేయించాలని బీజేపీ నిర్ణయించింది. నామినేషన్ కార్యక్రమాలను గ్రాండ్‌గా నిర్వహించేలా ప్రణాళికను బీజేపీ రూపొందించింది. అభ్యర్థుల నామినేషన్‌లకు గెస్టులుగా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలు వచ్చేలా ఎ÷-లాన్ చేసింది. అనుకున్నదే తడువుగా జాతీయ నేతలకు స్టేట్ బీజేపీ ఆహ్వానాలు పంపింది కూడా. ఇక.. బీజేపీ అభ్యర్థుల నామిషన్ కోసం గుజరాత్ ముఖ్యమంత్రి, ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ రోజు ఒక్కో నేషనల్ లీడర్ ఉండేలా తెలంగాణ బీజేపీ షెడ్యూల్ ఫిక్స్ చేసింది.

రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):

హిందువుల ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని పట్టణంలోని పలు రామాలయాలు, మండల పరిధిలోని పందిల్ల స్టేజి, పందిల్ల గ్రామం, పొట్లపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడు అన్నారు. అన్యోన్య దాంపత్యానికి పుణ్యదంపతులైన సీతారాములు ఆదర్శనీయులు అని తెలిపారు. ఆ సీతారాముల కరుణకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలన్నారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందేలా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ఆ సీతారామచంద్రులను ప్రార్థించారు.

కాంగ్రెస్ కూడా తుడిచి పెట్టుకు పోతుంది

బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్,ఏప్రిల్17: ఇప్పటికే భారాస పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని, ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూడా తుడిచిపెట్టుకుపోతుందని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం కావడంతో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పోయిందన్నారు. ఈ పార్టీ ప్రజలను పట్టించుకోదని గుర్తించారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హామీలు నేరవేర్చనందుకు కాంగ్రెస్ నేతలు ప్రజల ఆగ్రహం చవిచూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారు. భాజపాను ఎదుర్కొనేందుకు కేసీఆర్, రేవంత్‌రెడ్డి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది. ఇప్పుడు వాళ్లు డూప్స్ ÷టింగ్ చేస్తున్నారు. కవితను ఎందుకు అరెస్టు చేయలేదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడిగారు. భాజపా-భారాస మధ్య ఒప్పందం ఉందని దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారు. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో భాజపాకు రెండంకెల స్థానాలు ఖాయం'అని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

చేవెళ్ల మండలం పామెన గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా క్షేత్రంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ దంపతులు దావల్ గారి శైలజ గోపాల్ రెడ్డి. స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చేవెళ్ల ప్రజా జ్యోతి

బొడ్రాయి ప్రతిష్టాపన..., కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వానం

కోహెడ, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)

వింజపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆహ్వాన పత్రికను గురువారం నాడు వింజపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నేడు, రేపు 18,19వ,తేదీలలో అంగరంగ వైభవంగా జరిగే బొడ్రాయి పండుగలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వింజపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, కొమ్ముల చిన్న కనక రెడ్డి, గర్రెపల్లి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

కోహెడ, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)

అనుమతులు లేకుండా మద్యం సేవించేందుకు పర్మిషన్, అలాగే తినుబండారాలు సప్లై చేస్తూ అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కోహెడ పోలీసులు కలసి రైడ్ చేసి 30.150 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. కోహెడ మండల కేంద్రంలో గోల్డెన్ దాబా యజమాని బత్తిని సాయి తేజ తండ్రి సత్తయ్యను కోహెడ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల కథనం మేరకు ఇండ్లలో, హొటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.